# క్షీరాబ్ధి కన్యకకు

**రచన:** శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య **రాగం:** కురంజి
**తాళం:** చాపు తాళం

**<u>పల్లవి:</u>** క్షీరాబ్ధి కన్యకకు శ్రీ మహాలక్ష్మికిని| – 2
నీరజాలయమునకు నీరాజనం|| 2

**<u>చరణం 1:</u>** జలజాక్షి మోమునకు జక్కవ కుచంబులకు| – 2
నెలకొన్న కప్పురపు నీరాజనం|| 2
అలివేణి తురుమునకు హస్తకమలంబులకు| – 2
నిలువుమాణిక్యముల నీరాజనం|| 2
||క్షీరాబ్ధి||

**<u>చరణం 2:</u>** పగటు శ్రీవేంకటేశు పట్టపురాణియై| – 2
నెగడు సతికళలకును నీరాజనం|| 2
జగతి నలమేల్మంగ చక్కదనములకెల్ల| – 2
నిగుడు నిజ శోభనపు నీరాజనం|| 2

క్షీరాబ్ధి కన్యకకు నీరాజనం
శ్రీ మహాలక్ష్మికిని నీరాజనం
నీరజాలయమునకు నీరాజనం నీరాజనం
నీరాజనం నీరాజనం – 2